# పెన్ పవర్
తెలంగాణ రౌండప్

శనివారం    23 ఆగస్టు 2025    పేజీలు 8


## రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోంది



హైదరాబాద్ పెన్ పవర్:గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ( తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం

-2 లో

## భారీ వర్షాల వల్లే కాళేశ్వరం కుంగిందని కేసీఆర్ అనడం విడ్డూరం



**హైదరాబాద్ పెన్ పవర్:** భారీ వర్షాల వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో కేసు వేయడం విడ్డూరంగా ఉందన్నారు మంత్రి వివేక్. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలనికేసీఆర్, హరీష్ రావు హైకోర్టును ఆశ్రయించడంపై స్పందించారు మంత్రి వివేక్. శు క్రవారం (ఆగస్ట్ 22) మందమర్రి B1 గెస్ట్ హౌస్?లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లు పెట్టికట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు క్వాలిటీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోయిన విషయంలో బీఆర్ఎస్ లీడర్లపైనే చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగింది. కానీ కాళేశ్వరం ప్రాజెక్టును బాంబులతో కూల్చారని బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకున్న లక్ష కోట్ల మెట్రిక్ టన్నుల పంట పండిందన్నారు. ఐదేళ్ల నుంచి కాళేశ్వరం బ్యాక్ వాటర్ కారణంగా పంటలు మునిగిపోతుంటే గత బీఆర్ఎస్ సర్కార్ ఒక్క రూపాయి నష్టపరిహారం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎకరాకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం

-2 లో



## కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

- వామపక్ష దిగ్గజం సురవరం అస్తమయం
- హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అస్తమయం
- సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ సేవలు
- నల్గొండ నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నిక
- కార్మికులు, రైతుల పక్షాన ఎన్నో ఉద్యమాలు
- ఆయన మృతిపై పలువురు నేతల సంతాపం

హైదరాబాద్ పెన్ పవర్:వామపక్ష దిగ్గజం, సీపీఐ సీనియర్ నేత, ఆ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు.

-2 లో

## యూరియా సరఫరాకు చొరవ చూపండి

### కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు తుమ్మల వినతి



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాకు చొరవ తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌లను కోరారు. సచివాలయంలో శు క్రవారం యూరియాపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కిషన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర అవసరాల దృష్ట్యా కేంద్రం ఈ నెలలో 50 వేల టన్నులు సరఫరా చేస్తామని చెప్పిందని... కానీ 28,600 టన్నులు కేటాయించి, అందులో 13,000 టన్నులు మాత్రమే పంపిణీ చేసిందని తెలిపారు. ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో అత్యధిక యూరియా వినియోగం దృష్ట్యా 3 లక్షల టన్నులను సత్వరమే పంపిణీ చేయించాలని అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కిషన్‌రెడ్డి యూరియా త్వరగా సరఫరా అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బండి సంజయ్‌తోనూ తుమ్మల మాట్లాడారు. రామగుండం ఎరువుల కర్మాగారం పనిచేయని కారణంగా ఉత్పత్తి జరగక 63 వేల టన్నుల యూరియా సరఫరా నిలిచిపోయిందని, దానిని వెంటనే కర్మాగారం నుంచి రవాణా అయ్యేందుకు సహకరించాలని కోరారు.



## సూర్యాపేటలో సినిమా ఫక్కీలో కారులో ఛేజింగ్.. ముగ్గురిపై హత్యాయత్నం!

-2 లో

హైదరాబాద్ పెన్ పవర్:సూర్యాపేట జిల్లా కేంద్రంలో శు క్రవారం నడిరోడ్డుపై ఓ దారుణ సంఘటన చోటుచేసుకుంది. సినీ ఫక్కీలో దుండగులు కారులో వెంబడించి, ఇద్దరు మహిళలతో సహా ముగ్గురిపై హత్యాయత్నం చేయడంతో స్థానికంగా కలకలం రేగింది. బాధితులు అప్రమత్తంగా వ్యవహరించి, ఒక వైన్స్ షాప్‌లోకి పరుగెత్తి ప్రాణాలు కాపాడుకున్నారు.సూర్యాపేటలోని ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. అదే సమయంలో, ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు ఒక కారులో వారిని వెంబడించడం ప్రారంభించారు. వారి కదలికలపై అనుమానం వచ్చిన ముగ్గురు వ్యక్తులు ప్రాణభయంతో వాహన వేగం పెంచారు. బీబీ గూడెం సమీపానికి రాగానే, దుండగుల నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కన ఉన్న వైన్స్ షాప్ ముందు వాహనం వదిలి, లోపలికి పరుగెత్తారు.

- సూర్యాపేట జిల్లాలో పట్టపగలే దారుణం
- బైక్‌పై వెళ్తున్న ముగ్గురిని కారుతో వెంబడించిన దుండగులు
- ప్రాణభయంతో వైన్స్ షాప్‌లోకి పరుగులు తీసిన బాధితులు
- కత్తులు, కర్రలతో హత్య చేసేందుకు దుండగుల యత్నం
- స్థానికులు అడ్డుకోవడంతో పరారైన నిందితులు

## కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

- మొదటి పేజీ తరువాయి

ఆయన మరణంతో కమ్యూనిస్టు ఉద్యమంలో ఓ శకం ముగిసినట్లయింది. సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న హైదరాబాద్‌లో జన్మించారు. కర్నూల్‌లోని మున్సిపల్ హైస్కూల్, కోల్స్ మెమోరియల్ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి, 1964లో కర్నూల్‌లో బీఏ (హిస్టరీ) చదివి, 1967లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుంచి ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు.

15 ఏళ్ల వయసులోనే కర్నూల్‌లోని తన స్కూల్‌లో బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసులు, పుస్తకాల కోసం ఆందోళనలో కీలక పాత్ర పోషించారు. సుధాకర్ రెడ్డి 1971లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌లో చేరారు. 1998లో నల్గొండ నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై, 2004లో రెండోసారి గెలుపొందారు. 2004లో ఆయన లేబర్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. రైతుల సమస్యలు, కార్మికుల హక్కులు, ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు.

2000లో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనల్లో కీలకంగా వ్యవహరించారు.ఆయన మరణంపై సీపీఐ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుధాకర్ రెడ్డి మరణంతో కమ్యూనిస్ట్ ఉద్యమం ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు సానుభూతి తెలిపారు.

## సూర్యాపేటలో సినిమా ఫక్కీలో కారులో ఛేజింగ్.. ముగ్గురిపై హత్యాయత్నం!

- మొదటి పేజీ తరువాయి

వెంటనే కారులోంచి దిగిన దుండగులు కత్తులు, కర్రలతో వారిపై దాడి చేసేందుకు వైన్స్ షాప్ వైపు దూసుకొచ్చారు. అయితే, షాప్‌లో ఉన్నవారు ఈ హఠాత్పరిణామానికి అప్రమత్తమై ఒక్కసారిగా బయటకు రావడంతో దుండగులు కంగుతిన్నారు. జనం గుమిగూడటాన్ని చూసి భయపడిన ఆ ఐదుగురు వెంటనే వెనుదిరిగి కారులో అక్కడి నుంచి పరారయ్యారు. పట్టపగలే జరిగిన ఈ హత్యాయత్నం స్థానికంగా భయాందోళనలు కలిగించింది.

## రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోంది

- మొదటి పేజీ తరువాయి

రూ.10 కోట్లు చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు. (%ఐశ్రీఖఅస్త్రుఖు చీవఖం)

# భారీ వర్షాల వల్లే కాళేశ్వరం కుంగిందని కేసీఆర్ అనడం విడ్డూరం

- మొదటి పేజీ తరువాయి

ఇప్పించానని తెలిపారు. ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు గత ఏడాదిలాగే ఇప్పుడు నష్ట పరిహారం అందిస్తామని చెప్పారు. రాష్ట్రాలకు యూరియా పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంపై అకారణంగా ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ లీడర్లు గల్లీలో కాదు.. ఢిల్లీలో యూరియా కోసం ధర్నాలు చేయాలని సూచించారు. యూరియా విషయంలో కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి తెలంగాణకు రావాలసిన కోటాపై నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ యూరియా కోసం సంబంధిత కేంద్రమంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చారని చెప్పారు. యూరియా కొరత సృష్టిస్తుంది బీఆర్ఎస్ నేతలేనని.. యూరియా కొరత సృష్టించేందుకు పరిమితికి మించి కొనుగోలు చేసి కృత్రిమ కొరతను సృష్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ చోరీపై రాహుల్ గాంధీ క్రియాశీలకంగా పని చేస్తున్నారని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఓటు చోరీపై తెలంగాణలో కూడా ఆందోళన చేస్తామని తెలిపారు. ఓట్ల చోరీకి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వీధి కుక్కలకు 'డాగ్ పోలీస్' పెడతారా?.. సుప్రీంకోర్టు తీర్పుపై రామ్ గోపాల్ వర్మ ప్రశ్నలు!



వీధి కుక్కల సమస్యపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కుక్కలను పట్టుకుని, వ్యాక్సిన్, డీవార్మింగ్ చేసి, మళ్లీ వాటి స్థలంలోనే వదలాలని కోర్టు పేర్కొంది. ఈ తీర్పుపై సాధారణ ప్రజల్లో, ముఖ్యంగా కుక్కల దాడుల బాధితుల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలపై సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో సూటిగా ప్రశ్నలు సంధించారు. ఆయన సందేహాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**వ్యాక్సిన్‌తో రక్షణ లభిస్తుందా?**

కోర్టు తీర్పు ప్రకారం కుక్కలకు వ్యాక్సిన్ వేయడం, డీవార్మింగ్ చేయడం వల్ల అవి సురక్షితంగా మారతాయని అనుకోవచ్చా? కుక్కలకు వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ ఉంటే పిల్లలను కరవకుండా ఎలా కాపాడుతుంది? వాటి మెడికల్ ఫైల్ చూసి కరవాలో లేదో నిర్ణయించుకుంటాయా? ఒక రేబిస్ షాట్ కుక్కల ఆకలిని, వాటి సహజ వేట ప్రవృత్తిని అమాంతం ఆపేస్తుందా? అని సోషల్ మీడియా వేదికగా రామ్ గోపాల్ వర్మ ప్రశ్నించారు. అలాగే, ఇన్నేళ్లుగా పిల్లలు కుక్కల దాడిలో చనిపోవడానికి పురుగుల సమస్యే కారణమా? ఇప్పుడు డీవార్మింగ్ చేస్తే ఈ దాడులు ఆగిపోతాయా? ఇన్ని సంవత్సరాలు పిల్లలు చనిపోవడానికి పురుగుల సమస్యే కారణమా? అని ఎక్స్ లో ట్వీట్ చేశారు.

కుక్కల మానసిక స్థితిని ఎవరు నిర్ణయిస్తారు?

రేబిస్ ఉన్న లేదా దూకుడుగా ఉండే కుక్కలను తిరిగి వదలకూడదని కోర్టు చెప్పింది. మరి దేశంలో కోట్లాది వీధి కుక్కలకు రేబిస్ పరీక్షలు చేసేంత మౌలిక సదుపాయాలు, మానవ వనరులు మన దగ్గర ఉన్నాయా? ప్రతి కుక్క మానసిక ఆరోగ్య స్థితిని నమోదు చేయడానికి సైకియాట్రిస్టులను నియమిస్తారా? అని ఆర్జీవీ తన ప్రశ్నల పరంపరను కొనసాగించారు.

కుక్కల దూకుడును కొలవడానికి ఒక మీటరును తయారు చేస్తారా? ఒక కుక్క ఒక క్షణం కరిచి, ఆ మరుక్షణమే తోక ఊపితే దాన్ని దూకుడుగా పరిగణిస్తారా? లేదా స్నేహపూర్వకంగా భావిస్తారా? లాయర్లు, కుక్కల ప్రేమికులు, పశువైద్యులు, డాగ్ సైకియాట్రిస్టుల కమిటీ కూర్చుని ప్రతి కుక్క మూడ్ స్వింగ్స్ గురించి చర్చిస్తుందా? అంటూ వర్మ వ్యాఖ్యానించారు. వేల సంఖ్యలో స్పెషల్ కోర్టులు పెట్టి, ప్రతి కుక్కను 'నిందితుడి'గా నిలబెట్టి, విచారించి, తిరిగి వదలాలా వద్దా అని నిర్ణయిస్తారా?" అని ఆయన ట్వీట్ చేశారు.

**"డాగ్ పోలీస్" ఏర్పాటు చేస్తారా?**

కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం పెట్టాలన్న ఆదేశాలపై వర్మ స్పందిస్తూ, ఆ నిర్దేశిత ప్రాంతాలను ఎవరు, ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారు? కుక్కలకు ఆ ప్రాంతాలు ఎలా తెలుస్తాయి? వాటి కోసం ప్రత్యేకంగా 'డాగ్ గూగుల్ మ్యాప్స్' ఇస్తారా?" అని ప్రశ్నించారు. వేలాది పట్టణాలు, గ్రామాల్లో కుక్కలకు ఆహారం పెట్టే పర్యవేక్షణకు మున్సిపల్ అధికారులను, పోలీసులను లేదా కొత్తగా 'డాగ్ పోలీస్' అనే బలగాన్ని ఏర్పాటు చేస్తారా? అని ఆర్జీవీ సందేహాలు వ్యక్తం చేశారు. మానవుల వలసలను ఆపలేని మనం, కుక్కలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి పోకుండా ఎలా అడ్డుకుంటాం? అని ఆయన ప్రశ్నించారు.

ఈ మొత్తం ఆదేశాల్లో, కుక్కల దాడికి బలైన పిల్లలు, బాధితుల ప్రస్తావన ఎక్కడా లేకపోవడంపై రామ్ గోపాల్ వర్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుది తీర్పు ఇచ్చే ముందు గౌరవనీయ సుప్రీంకోర్టు ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు., వీధి కుక్కల సమస్యపై ఉన్న తీవ్రతను, ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొనే సవాళ్లను సూటిగా ప్రశ్నించేలా ఆర్జీవీ తన సందేహాలను లేవనెత్తారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికతో ఇరకాటం తప్పదా? గెలుపోటములతో సంబంధం లేదా?

భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితం ముందుగానే తెలిసినా పోటీ తప్పడం లేదు. నిజానికి ఉప రాష్ట్రపతి పదవి అంటే రాజకీయాలకు అతీతంగా ఎన్నుకోవాలి. అయితే గత కొన్ని దశాబ్దాలుగా మన పాలకులు రాజకీయ నేతలనే ఉప రాష్ట్రపతిగా చేయడం ప్రారంభించారు. దీంతో ఈ ఎన్నికలోనూ రాజకీయాలు చొరబడ్డాయి. నిజానికి పార్లమెంటు సభ్యులు పార్టీలకు అతీతంగా తమ ఆత్మప్రభోదం మేరకు ఓటు వేయాల్సి ఉంటుంది. పోటీ చేసే అభ్యర్థి వ్యక్తిత్వం, ట్రాక్ రికార్డుతో పాటు రాజ్యాంగాన్ని కాపాడగలరన్ననమ్మకం కలిగే వ్యక్తినే ఎన్నుకోవాల్సి ఉంటుంది. అలాంటి ఉప రాష్ట్రపతి ఎన్నిక గత కొన్ని దశాబ్దాలుగా ఎవరు అధికారంలో ఉంటే వారు మద్దతు ఇచ్చిన వారే ఎన్నికవుతూ వస్తున్నారు.




**సంఖ్యాపరంగా చూస్తే...**

ప్రస్తుతం కూడా సంఖ్యాపరంగా చూస్తే ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఎన్నిక లాంఛనమే. అయితే అదే సమయంలో ఇండి కూటమి బలపర్చిన అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి మచ్చ లేని వ్యక్తి. ప్రొఫెషనల్ గా, పర్సనల్ గా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని వ్యతిరేకించే వారు ఎవరూ లేరు. పార్టీలకు అతీతంగా ఆయనను అభిమానించే వారు చాలా మంది ఉన్నారు. అలాగే ఎన్డీఏ అభ్యర్థి రాధా కృష్ణన్ కూడా సౌమ్యుడే. ఆయన కూడా ఎలాంటి వివాదాలకు పోకుండా రాజకీయాలను నెరిపిన నేత. పదహారేళ్లకే ఆర్ఎస్ఎస్ లో చేరి తర్వాత జన్ సంఘ్ తర్వాత బీజేపీలో చేరి ఆయన పార్లమెంటు సభ్యుడిగా రెండుసార్లు గెలిచారు. ఆయనను కూడా తక్కువగా చేసి ఎవరూ చూడలేరు.

**వారిద్దరి గెలుపు కాదన్నది...**

కానీ ఇది కేవలం వారిద్దరి గెలుపోటములకు సంబంధించిన విషయం మాత్రం కాదు. ఎన్నిక అంటే గెలుపు ఎంత సహజమో.. ఓటమి అంతే సహజం. ఓటమి చెందిన వారిని తక్కువ చేసి చూసే అవకాశం ఈ ఎన్నికల్లో మాత్రం కనిపించదు. నిజానికి ఉప రాష్ట్రపతిని రాజ్యసభ, లోక్ సభ సభ్యులు ఎన్నుకుంటారు. మొత్తం 781 మంది సభ్యులున్న ఉభయ సభల్లో ఎలక్టోరల్ కాలేజీలో గెలుపున కు కావాల్సిన ఓట్లు 391 మాత్రమే. ఎన్డీఏ కూటమిక లోక్ సభలో 293, రాజ్యసభలో 132 మంది సభ్యులున్నారు. దీంతో పాటు వైసీపీ మద్దతు ప్రకటించడంతో బలం 432కు పెరిగింది. ఇండి కూటమి ఉభయ సభల్లో కేవలం 311 మాత్రమే. అంకెలు చూస్తేనే గెలుపు ఎవరిదో అర్థమవుతుంది. అదే సమయంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి వంటి వారికి మద్దతు ఇవ్వకుండా ఉండే పార్టీలను ఆ యా రాష్ట్రాల్లో ఇరకాటంలో నెట్టేందుకు ఇండి కూటమి వ్యూహాత్మకంగా సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేసిందనుకోవాలి.

**ఇద్దరూ దక్షిణాదికి చెందిన...**

మరొకవైపు ఈ ఎన్నికతో రెండు కూటములు దక్షిణాది రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లయింది. భవిష్యత్ లో దక్షిణాదిలో జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ లు నిలదొక్కుకోవడానికి ఈ ఎన్నికను ఉపయోగించుకోవాలని రాజకీయ ఎత్తుగడతోనే ఎంపిక చేసినట్లుంది. ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ తమిళనాడుకు చెందిన వ్యక్తికాగా, ఇండి కూటమి వ్యక్తి తెలంగాణకు చెందిన న్యాయకోవిదుడు. దీంతో దక్షిణ భారత దేశంలోనే పొరుగు రాష్ట్రాల వారిని ఎంపిక చేయడం ద్వారా ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలకు చెక్ పెట్టడానికే ఈ ఎంపిక అని అనుకోవాల్సి ఉంటుంది. రాధాకృష్ణన్ ను ఎంపిక చేసి తమిళనాడులో డీఎంకేను, సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా బీఆర్ఎస్, టీడీపీ, జనసేన, వైసీపీలను ఇరకాటంలోకి నెట్టాయన్నది వాస్తవం. ఎన్నిక ఫలితం ముందుగానే తెలిసినా జరగబోయే రాజకీయ పరిణామాలకు ఈ ఎన్నిక ఒక దిక్సూచిగా మారుతుందన్నది వాస్తవం.


# నిర్మల్‌లో తీవ్ర విషాదం.. పబ్జీ గేమ్ కోసం ప్రాణాలు తీసుకున్న బాలుడు

- **పబ్జీ గేమ్‌కు బానిసైన పదో తరగతి విద్యార్థి**
- **ఫోన్ లాక్కోవడంతో మనస్తాపం**
- **ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య**
- **రోజుకు 10 గంటలకు పైగా గేమ్ ఆడుతున్న బాలుడు**
- **డాక్టర్లకు చూపించినా ప్రవర్తనలో రాని మార్పు**

ఆన్‌లైన్ గేమ్ వ్యసనం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ప్రముఖ ఆన్‌లైన్ గేమ్ పబ్జీ ఆడనివ్వలేదన్న కారణంతో ఓ విద్యార్థి ప్రాణం తీసుకున్న విషాద ఘటన తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో నిన్న చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బేతి రిషేంద్ర అనే పదో తరగతి విద్యార్థి పబ్జీ గేమ్‌కు బానిసయ్యాడు. రోజూ 10 గంటలకు పైగా ఆటలోనే మునిగిపోతూ చదువును పూర్తిగా నిర్లక్ష్యం చేశాడు. గేమ్ ఆడేందుకు సమయం సరిపోవడం లేదంటూ స్కూల్‌కు వెళ్లడం కూడా మానేశాడు. కొడుకు భవిష్యత్తుపై ఆందోళన చెందిన తల్లిదండ్రులు అతడిని ఓ మానసిక వైద్యుడితో పాటు న్యూరోసర్జన్ వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించారు. అయినా రిషేంద్ర ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. పైగా, చికిత్స అందిస్తున్న వైద్యుడినే బెదిరించినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విసిగిపోయిన వారు మూడు రోజుల క్రితం రిషేంద్ర నుంచి ఫోన్‌ను బలవంతంగా తీసేసుకున్నారు. గేమ్ ఆడలేకపోతున్నాననే మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో రిషేంద్ర ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

పబ్జీ వ్యసనం కారణంగా ఇలాంటి విషాదాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో బీహార్‌లో రైలు పట్టాలపై గేమ్ ఆడుతూ ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోగా, హైదరాబాద్‌లో ఓ క్యాబ్ డ్రైవర్ డ్రైవింగ్ చేస్తూనే పబ్జీ ఆడుతున్న వీడియో సంచలనం సృష్టించింది. తాజా ఘటనతో ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనం యువతపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతోందో మరోసారి స్పష్టమైంది.




# రూ.70 వేల లంచం.. ఏసీబీకి చిక్కిన వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్

- **వనస్థలిపురం సబ్-రిజిస్ట్రార్‌పై అవినీతి నిరోధక శాఖ చర్యలు**
- **ఆస్తి రిజిస్ట్రేషన్ కోసం లక్ష రూపాయల లంచం డిమాండ్**
- **రూ.70 వేలు తీసుకుంటుండగా పట్టుబడిన ప్రైవేట్ టైపిస్టు**
- **అధికారి ఆదేశాలతోనే డబ్బు తీసుకున్నట్టు వెల్లడి**
- **లంచం అడిగితే 1064కు కాల్ చేయాలని ప్రజలకు ఏసీబీ సూచన**



రంగారెడ్డి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఓ అవినీతి అధికారి చిక్కారు. ఆస్తి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసిన వనస్థలిపురం సబ్-రిజిస్ట్రార్ ఎస్. రాజేష్ కుమార్ ఏసీబీ వలలో చిక్కుకున్నారు. ఆయన తరపున ఒక ప్రైవేట్ వ్యక్తి డబ్బు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఓ ఫిర్యాదుదారుడి ఆస్తి రిజిస్ట్రేషన్ పని చేసిపెట్టేందుకు సబ్-రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ లక్ష రూపాయలు లంచంగా డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు పక్కా ప్రణాళికతో నిందితుడిని పట్టుకునేందుకు వలపన్నారు. లంచం డబ్బులో మొదటి విడతగా రూ. 70,000 ఇవ్వాలని సబ్-రిజిస్ట్రార్ సూచించారు. ఈ మొత్తాన్ని నాగోల్‌లో నివాసముంటున్న కె. రమేష్ అనే ప్రైవేట్ దస్తావేజు లేఖరి కార్యాలయంలోని టైపిస్టుకు అందజేయాలని చెప్పారు. బాధితుడు శుక్రవారం రమేష్‌కు డబ్బు ఇస్తుండగా, అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. సబ్-రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ ఆదేశాల మేరకే తాను ఈ డబ్బును స్వీకరించినట్లు రమేష్ అంగీకరించడంతో, ఇద్దరినీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగితే ఏమాత్రం భయపడకుండా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయవచ్చని తెలిపారు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (%ఒవశ్రీఖఅస్త్రుఖఖ చాజదీ%), ఎక్స్ (ఏ%ఒవశ్రీఖఅస్త్రుఖఖూజదీ%) వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

## పిఠాపురంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు... పది వేల మంది మహిళలకు చీరలు పంచిన డిప్యూటీ సీఎం..



పిఠాపురంలోని పాదగయ క్షేత్రంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. శుక్రవారం ( ఆగస్టు 22 ) నిర్వహించిన ఈ కార్యక్రమంలో పది వేల మంది మహిళలు హాజరయ్యారు. ఈ క్రమంలో పది వేల మంది మహిళలకు శ్రావణమాస కానుకగా చీరలు పంపిణీ చేశారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

పవన్ కళ్యాణ్ ఫ్యామిలీ తరపున ఎమ్మెల్సీ నాగబాబు భార్య పద్మజ హాజరయ్యారు. ఐదు విడతలుగా జరగనున్న ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు భారీ సంఖ్యలో మహిళా భక్తులు హాజరయ్యారు. సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంపిన శ్రావణమాస కానుక అందజేశారు నాగబాబు సతీమణి పద్మజ. పద్మజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు మహిళలు. ఈ క్రమంలో ముత్తైదువులకు శ్రావణమాస వాయినాలు అందజేశారు నాగబాబు సతీమణి పద్మజ.

## నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్.. 1,623 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:** వైద్య విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది తెలంగాణ సర్కార్. ఆరోగ్య శాఖలో 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వైద్య విధాన పరిషత్? పరిధిలోని ఆసుపత్రుల్లో 1,616 పోస్టులు, ఆర్టీసీ ఆసుపత్రుల్లో మరో 7 స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 2025, ఆగస్ట్ 22న ప్రభుత్వం జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అభ్యర్థుల నుంచి 2025, సెప్టెంబర్ 8 నుంచి 22 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపింది. నోటిఫికేషన్?కు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఆరోగ్య శాఖ అధికారిక వెబ్ సైట్ సందర్శించాలని సూచించారు అధికారులు. స్పెషాలిటీ వైద్య సేవలు పల్లెలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆరోగ్య శాఖలో ఇప్పటికే 8 వేల పోస్టుల భర్తీకి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వ తాజా నిర్ణయంతో స్పెషాలిటీ వైద్య సేవలు పల్లెలకు మరింత చేరువ కావడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందనుంది.

# శ్రీశైలంలో సామూహిక వరలక్ష్మి వ్రతం... పెద్దఎత్తున హాజరైన మహిళలు...



ఏపీలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంలో సామూహిక వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ( ఆగస్టు 22 ) జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల, ప్రకాశం, పల్నాడు ప్రాంతాలకు చెందిన 90 గూడెంల నుంచి 650 మంది చెంచు ముత్తైదువులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు, ఐటీడీఏ పీవో శివప్రసాద్ దంపతులు పాల్గొన్నారు.

ఐదవ శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉత్తర భాగంలోని చంద్రావతి కల్యాణ మండపంలో జరిగిన వరలక్ష్మి వ్రతంలో 650 మంది చెంచు గిరిజన మహిళలు, ముత్తైదువులు అలానే 1000 మంది సాధారణ మహిళ ముత్తయిదువులు పాల్గొన్నారు.

**ఏసీబీకి అడ్డంగా బుక్కైన వనస్థలీపురం సబ్ రిజిస్ట్రార్**

వ్రతంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం తరపున ఉచితంగా వ్రత పూజా సామాగ్రి, చీర, రవిక వస్త్రం అందజేశారు. అనంతరం మహిళలకు స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించారు. వ్రతంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం అన్నపూర్ణ భవనంలో భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఆలయ ఈవో.

మన వైదిక సాంప్రదాయంలో శ్రావణ మాస వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించడం సాంప్రదాయంగా వస్తుందని అన్నారు. ధార్మిక కార్యక్రమంలో భాగంగా దేవస్థానం తరపున వరలక్ష్మి వ్రతం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మి వ్రతంలో గిరిజన చెంచు సోదరి మనులకు అవకాశం కల్పించామని.. చెంచు ముత్తైదులను ఎంపిక చేయడంలో ఐటీడీఏ అధికారుల సహకారం అందించారని అన్నారు ఆలయ ఈవో.

# వాన వదలదట.. ముంపు ప్రాంతాలు ఇవేనట




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. గత కొద్ది రోజులుగా అల్పపీడనం, వాయుగుండం ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే రెండు రోజులు గ్యాప్ ఇచ్చినా మళ్లీ మూడు రోజులు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే అనేక నదులు,వాగులు పొంగిపొరలుతున్నాయి. ప్రాజెక్టులు అన్నీ నిండిపోయాయి. ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి కొన్ని ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు.

**ఏపీలో వారం రోజులు...**

ఆంధ్రప్రదేశ్ లో మరో వారం రోజుల పాటు వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవుకూడా ప్రకటించేంత రేంజ్ లో వర్షాలు పడ్డాయి. ఇక తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని అనేక లంక గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశించింది. గోదావరి నదికి వరద ఉధృతి పెరగడంతో అనేక గ్రామాల ప్రజలు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళుతున్నారు. లంక గ్రామాల ప్రజల కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందులో తలదాచుకుంటున్నారు. గోదావరి శాంతించితే తప్ప తిరిగి వారి ఇళ్లకు చేరుకునే పరిస్థితి లేదు. మరొక వైపు కృష్ణానది కూడా పొంగి ప్రవహిస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ 69 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

**తెలంగాణలో మూడు రోజులు...**

తెలంగాణలోనూ మరో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని గ్రామాల్లోకి సంబంధాలు కట్ అయ్యాయి. వాగులు, వంతెనలు పొంగి పొరలు ప్రవహిస్తున్నాయి. మరొకవైపు కాళేశ్వరం, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నిండిపోయాయి. దాదాపు అన్ని ప్రాజెక్టులు నిండిపోయాయి. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుల్లోకి నీరు చేరుతుంది. మరికొద్ది రోజులు వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణలో బలమైన ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని వాతావరణ శాఖ చెబుతుంది. కొన్ని ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

## తిరుమల ఘాట్ రోడ్డుపై కొండను ఢీకొన్న టెంపో : నలుగురు భక్తులకు గాయాలు : 4 గంటల్లో 2వ ప్రమాదం..



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమలలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో టెంపో ట్రావెలర్ అదుపు తప్పి కొండను ఢీకొట్టింది. శుక్రవారం ( ఆగస్టు 22 ) జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. తిరుమల నుండి తిరుపతి వస్తున్న ఓ టెంపో మొదటి ఘాట్ రోడ్డు మలుపు దగ్గర కొండను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో టెంపోలో 10 మంది పెద్దలు, ముగ్గురు పిల్లలు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న విజిల్స్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 వాహనంలో తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు పోలీసులు. తిరుమల నుంచి తిరుపతికి వస్తున్న టెంపో ఒక్కసారిగా కొండను ఢీకొనడంతో ఆందోళనకు గురయ్యారు భక్తులు. అయితే.. ఈ ఘటనలో ప్రాణనష్టమేమి జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇవాళ తిరుమలలో 4 గంటల్లోనే ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం.

## డిప్యూటీ సీఎం పవన్ ను కలిసిన ఫారెస్ట్ సిబ్బంది.. శ్రీశైలం అడవి దాడి కేసులో ట్విస్ట్..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలోని శ్రీశైలంలో టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి... ఫారెస్ట్ సిబ్బందిని అర్థరాత్రి కార్లలో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేయటం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఎమ్మెల్యే బుడ్డాపై కేసు నమోదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. శుక్రవారం ( ఆగస్టు 22 ) అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు ఫారెస్ట్ సిబ్బంది. ఇదిలా ఉండగా.. ఈ కేసులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఏ2 గా చేర్చి.. జనసేన నేత అశోక్ రౌత్ ను ఏ1 గా చేర్చడం హాట్ టాపిక్ గా మారింది. ఇద్దరిపైనా బెయిలబుల్ కేసులు పెట్టడం గమనార్హం. అయితే.. టీడీపీ ఎమ్మెల్యేను తప్పించేందుకే ఈ కేసులో ఏ2 గా చేర్చారని, తమ పార్టీ నేతను ఏ1 గా చేర్చారని ఆరోపిస్తున్నారు జనసేన శ్రేణులు. ఈ అంశంపై ఫారెస్ట్ సిబ్బంది పవన్ కళ్యాణ్ ను కలిసి ఫిర్యాదు చేయడం కీలకంగా మారింది. ఈ ఘటనకు బాధ్యులపై కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు పవన్ కళ్యాణ్. గురువారం ( ఆగస్టు 21 ) జరిగిన క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎమ్మెల్యే బుడ్డాపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే.. ఇప్పుడు జనసేన నేత అశోక్ రౌత్ ను ప్రధాన నిందితుడిగా చేర్చడంతో పోలీసులపై విమర్శలు వస్తున్నాయి.

# కంప్లైంట్ ఇచ్చేందుకు వచ్చిన మహిళను రెండో పెళ్లి చేసుకున్న సీఐ...




**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీలోని అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఓ సీఐ ఆగడాలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి.. కంప్లైంట్ ఇచ్చేందుకు వచ్చిన మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ ఘటనపై మహిళ భర్త పోలీసులను ఆశ్రయించినప్పటికీ పట్టించుకోకపోవడంతో హైకోర్టులో ప్రైవేట్ కేసు వేసి.. పీఎంఓను ఆశ్రయించాడు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి. మదనపల్లి పట్టణంలోని సొసైటీ కాలనీకి చెందిన పవన్ కుమార్ హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కలికిరి చెందిన ఓ మహిళను వివాహం చేసుకున్నాడు పవన్.

పెళ్లైన కొంతకాలానికే పవన్ దంపతులకు గొడవలు మొదలయ్యాయి.. దీంతో మదనపల్లె డీఎస్పీ ఆఫీసును ఆశ్రయించింది మహిళ. ఈ క్రమంలో మహిళతో పరిచయం పెంచుకున్నాడు సీఐ సురేష్... ఆమెను రెండో వివాహం చేసుకున్నాడు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న పవన్ పోలీసులను ఆశ్రయించి హైకోర్టులో ప్రైవేట్ కేసు వేసి పీఎంఓను ఆశ్రయించాడు బాధితుడు. సీఐపై చర్యలు తీసుకోవాలని పీఎంఓను కోరాడు బాధితుడు.

ఈ క్రమంలో సీఐ సురేష్ పై చర్యలు తీసుకోవాలంటూ డీజీపీ సమాచారం ఇచ్చింది పీఎంఓ. అధికారుల ఆదేశాలతో ఈ ఏడాది జూన్ నెలలో సీఐపై కేసు నమోదు చేశారు పోలీసులు. సురేష్ కుమార్ తల్లిదండ్రులు కులాంతర వివాహం కావడంతో తల్లి కులం రిజర్వేషన్ తో ఉద్యోగం పొందాడని ఫిర్యాదులో పేర్కొన్న బాధితుడు .కడప జిల్లా సింహాద్రిపురంకు చెందిన సురేష్ కుమార్ పై రెవెన్యూ అధికారులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నంద్యాల సిసిఎస్ లో విధులు నిర్వహిస్తున్న సిఐ సురేష్ కుమార్ సెలవు పై వెళ్లినట్లు సమాచారం.

# టికెట్ లేకుంటే ఫైన్ వేయాలి.. ఇంత ఘోరంగా కొట్టుడేంది సారూ..? రైల్వే పోలీస్ తీరుపై నెటిజన్ల ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:**టికెట్ లేదని ప్యాసెంజర్ ను రైల్వే పోలీస్ కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. టికెట్ లేకుంటే ఫైన్ వేయాలి.. లేదంటే తర్వాతి స్టేషన్ లో దించేయాలి.. కానీ ఆ కొట్టుడేంది సారూ.. అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు వీడియోను వైరల్ చేస్తున్నారు. ప్రయాణికుడిని బలవంతంగా ట్రైన్ నుంచి తోసేయాలని చూసిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.



ప్యాసెంజర్ ను కొట్టడం, డోర్ వైపు లాగడం, డోర్ ఓపెన్ చేసి తోసేసే ప్రయత్నం చేయడం వీడియోలో చూడవచ్చు. ప్యాసెంజర్ టికెట్ లేకుండా ప్రయాణించాడని.. అందుకే దించే ప్రయత్నం చేసినట్లు కానిస్టేబుల్ చెబుతున్నాడు. కానీ అది దించే ప్రయత్నం కాదు.. బలవంతంగా తోసేయడం.. ఇష్టమొచ్చినట్లు కొట్టడం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఆగస్టు 18 న ఢిల్లీలోని సరై రహిల్ల స్టేషన్ లో ఘటన జరిగినట్లు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేట్ మెంట్ విడుదల చేసింది. రిపోర్టు ప్రకారం.. ప్యాసెంజర్ దగ్గర టికెట్ లేకపపోవడంతో కానిస్టేబుల్ చైన్ లాగడంతో ట్రైన్ ఆగిపోయింది. అయితే ట్రైన్ అప్పటికీ స్టేషన్ లోనే ఆగిందని.. ప్యాసెంజర్ ను స్టేషన్ లో దించే ప్రయత్నం చేశాడని %ాఖీ% పేర్కొంది. కదులుతున్న రైలు నుంచి తోసేసే ప్రయత్నం చేశాడనే ఆరోపణలను ఖండించింది. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఆగ్రహం వెల్లువెత్తుతుండటంతో.. కానిస్టేబుల్ ను విచారణ కోసం దయా బస్తీలోని %ాఖీ% రిజర్వ్ లైన్ కు తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు. దర్యాప్తు జరుగుతోందని.. కానిస్టేబుల్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అవును.. మునీర్ చెప్పింది నిజమే: పాక్ పరువు తీసిన మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, పాక్ ఆర్థిక వ్యవస్థలపై పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సెటైర్ వేశారు. ఇండియా ఎకానమీ ఫెరారీ కార్ లాంటిదని.. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ఒక డంపర్ ట్రక్ వంటిదని మునీర్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని.. పాక్ ఆర్మీ చీఫ్ కామెంట్స్ వాళ్ల వైఫల్యాన్ని అంగీకరించడమేనని ఎద్దేవా చేశారు. పాక్, ఇండియా రెండు దేశాలు ఒకేసారి స్వాతంత్రం పొందాయి. ఇందులో ఇండియా కష్టపడి పనిచేయడం ద్వారా ఫెరారీ కార్ లాంటి దూసుకుపోయే ఆర్థిక వ్యవస్థను నిర్మించుకుంటే.. పాకిస్థాన్ మాత్రం ఉగ్రవాదం, నిత్యం భారత్?పై విషం చిమ్మడం ద్వారా ఇప్పటికీ డంపర్ స్థితిలో ఉందని.. అది వాళ్ల స్వంత వైఫల్యమని చురకలంటించారు రాజ్?నాథ్ సింగ్. అసిమ్ మునీర్ చేసిన ఈ ప్రకటనను పాక్ వైఫల్యాన్ని ఒప్పుకోలుగానే తాను చూస్తున్నానని అన్నారు. అదే సమయంలో మునీర్ ప్రకటనను కేవలం ట్రోల్ మెటీరియల్‌గా కాకుండా ఈ తీవ్రమైన హెచ్చరికపై మనం సీరియస్?గా దృష్టి పెట్టకపోతే అది మనకు ఇబ్బంది కల్గించవచ్చన్నారు పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇటీవల అమెరికాలో పర్యటించాడు. ఓ కార్యక్రమంలో ఆయన భారత దేశం, పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితులను పోల్చాడు. భారత ఆర్థిక వ్యవస్థ ఫెరార్ కారు లాంటింది అయితే.. పాక్ ఎకానమీ కంకరతో నిండిన డంపర్ ట్రక్ అని పేర్కొన్నాడు. డంపర్ వెళ్లి ఫెరారీని ఢీకొడితే ఎవరికీ నష్టం జరుతుందని భారత్?పై విషం చిమ్మాడు. ఇండియా, పాక్



ఎకానమీలపై మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలు బూమారాంగ్ అయ్యాయి. మునీర్ చెప్పింది నిజమేని.. పాక్ ఆర్థిక వ్యవస్థ ఒక చెత్త బుట్ట అని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరిగింది. ఈ క్రమంలో మునీర్ వ్యాఖ్యలపై మంత్రి రాజ్ నాథ్ సింగ్ పై విధంగా రియాక్ట్ అయ్యారు. మునీర్ చెప్పింది నిజమేనంటూ పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలకు దిమ్మతిరిగే పోయే కౌంటర్ ఇచ్చారు రాజ్?నాథ్ సింగ్.

## దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్నం: మంత్రి వివేక్



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోనే ఎక్కడ లేని విధంగా రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు మంత్రి వివేక్. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని కాంగ్రెస్ నేరవేర్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు.

శుక్రవారం (ఆగస్ట్ 22) చెన్నూరు నియోజకవర్గంలోనీ కోటపల్లి, భీమారం, కొల్లూరు, లంబాడి పల్లె, జైపూర్?లో పనుల జాతరలో భాగంగా గ్రామ పంచాయతీ బిల్డింగ్, స్కూల్స్ బిల్డింగ్ పనులకు భూమి పూజ చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడ లేని విధంగా రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత బీఆర్?ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి పోయిందని, పది సంవత్సరాలలో ఎవ్వరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. మేం అధికారంలోకి వచ్చాక సుమారు 90 శాతం మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. ప్రతీ రైతుకు రైతు భరోసా నిధులు అందించామని చెప్పారు. ప్రభుత్వం విద్య ప్రధానంగా దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపట్టిందని తెలిపారు. పేద విద్యార్థులకు కోసం కార్పొరేట్ తరహాలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు.


## రైళ్లలో అదనపు లగేజీ ఛార్జీలపై క్లారిటీ.. అదంతా ఫేక్, ఆ ఆలోచనే లేదు: అశ్వినీ వైష్ణవ్



**హైదరాబాద్ పెన్ పవర్:**త్వరలోనే దీపావళి వస్తోంది. చాలా మంది తమ సొంతూళ్లకు వెళ్లటానికి ఇప్పటికే టిక్కెట్లు బుక్కింగ్ చేసుకుంటున్నారు. దీని తర్వాత వచ్చే దసరాకు కూడా బుక్కింగ్స్ ప్లాన్ చేస్తున్నారు చాలా మంది. అయితే రైళ్లలో ప్రయాణానికి లగేజీపై లిమిట్స్ ఉన్నాయని.. అవి దాటితే అదనపు ఛార్జీలు ఉంటాయని ఈవారం వచ్చిన వార్తలు ప్రయాణికులను కలవరానికి గురిచేశాయి.

ఈ క్రమంలో కొన్ని రోజుల కిందట భారతీయ రైల్వే సంస్థ ప్రయాణికుల నుంచి విమానాల్లో మాదిరిగా అదనపు లగేజీపై ఛార్జీలు వసూలు చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. ఎంత పరిమితి దాటితే ఎలాంటి చార్జీలు ఉంటాయనే వివరాలతో కూడిన వార్తలు ప్రచురితమయ్యా. వాస్తవానికి ఇది రైలు ప్రయాణికులను కొంత ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. అసలు భారతీయ రైల్వే సంస్థ అలాంటి ఆలోచన చేయలేదని.. అదనపులగేజీపై ఎలాంటి ఛార్జీలు ప్రయాణికుల నుంచి వసూలు చేసే ప్రణాళికకు తాము ఆమోదించలేదని చెప్పారు. దీనికోసం ఎలాంటి కొత్త నిబంధనలను అసలు ప్రతిపాదించలేదని క్లారిటీ ఇచ్చారు. దశాబ్దాలుగా కొనసాగుతున్నట్లుగానే రైళ్లలో ప్రయాణికులు తీసుకెళ్లే లగేజీపై ఎలాంటి పరిమితులు లేదా షరతులను రైల్వే శాఖ తీసుకురావటం లేదని హామీ ఇచ్చారు. ఎక్కువ బరువు ఉన్న వస్తువులను తీసుకెళితే పరిమితికి మించిన దానిపై అదనపు ఛార్జీలు అనే వార్తలు పూర్తిగా ఫేక్ అని కొట్టిపడేశారు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్. దీంతో రైలు ప్రయాణికులు పెద్ద ఊరట పొందుతున్నారు.

# స్కెచ్ వేసి.. స్క్రిప్ట్ రాసి.. టెన్త్ క్లాసులోనే ఇంత క్రిమినల్ బ్రెయినా : సహస్ర కేసులో ఊహించని క్రైం కథ




**హైదరాబాద్ పెన్ పవర్:**వాడి వయస్సు 14 ఏళ్లు.. చదువుతుంది 10వ తరగతి.. పేరెంట్స్ చెబితే వినాలి.. చెప్పింది చేయాలి.. వీడి వయస్సుకు ఇదే.. ఇలాంటోడు పెద్ద క్రిమినల్ అయ్యాడు.. క్రిమినల్ పని చేయటమే కాదు.. అది ఎలా చేయాలో ముందుగానే స్క్రిప్ట్ రాసుకున్నాడు.. ఫస్ట్ దొంగతనం ఎలా చేయాలి.. అక్కడి నుంచి ఎవరికీ దొరకకుండా ఎలా బయపడాలి.. దొంగతనం సమయంలో ఎవరైనా చూస్తే.. అడ్డొస్తే ఏం చేయాలి.. ఆధారాలు దొరకకుండా ఇంటిని గ్యాస్ లీక్ చేసి పేల్చేయాలి. ఇలా పక్కాగా ఇంగ్లీష్‌లో స్క్రిప్ట్ రాసుకున్నాడు.. అనుకున్నట్లుగానే దొంగతన –నికి వెళ్లాడు.. తన దొంగతనం చూసిన.. అడ్డగించిన 12 ఏళ్ల బాలికను.. తన వెంట తెచ్చుకున్న కత్తితో.. తాను రాసుకున్న స్రిప్ట్ ప్రకారం చంపేశాడు.. ఏంటీ సినిమా స్టోరీ అనుకుంటున్నారా.. కానేకాదు.. నాలుగు రోజులుగా మిస్టరీగా మారిన కూకట్ పల్లిలోని 12 ఏళ్ల బాలిక సహస్ర హత్య కేసులోని రియల్ స్టోరీ ఇదీ.. పోలీసులకే సవాల్?గా మారిన ఈ కేసులో వీడిన చిక్కుముడితో.. మరో ఊహించని.. ఊహించలేని.. భయంకరమైన క్రైం స్టోరీ బయటపడటం అనేది ఇప్పుడు మరో సంచలనంగా మారింది.

**మిషన్ థెఫ్ట్ పేరుతో ప్లాన్ ఇలా రెడీ చేసుకున్నాడు.**

స్టెప్ 1 : దొంగతనం చేసే ఇంటికి వెళ్లాలి.
స్టెప్ 2 : ఇంటికి తాళం వేసి ఉంటే.. ఆ తాళాన్ని పగలగొట్టాలి.
స్టెప్ 3 : ఇంట్లో ఉండే హుండీని ఎలా పగలగొట్టాలి.. డబ్బులు ఎలా తీసుకోవాలి..
స్టెప్ 4 : దొంగతనం తర్వాత ఇంట్లో నుంచి ఎలా పారిపోవాలి.
స్టెప్ 5 : దొంగతనానికి వెళ్లే ముందే భద్రత కోసం.. సేఫ్టీ కోసం వెంట కత్తి తీసుకెళ్లాలి.
స్టెప్ 6 : కటింగ్ విత్ నైఫ్.. గ్యాస్ సిలిండర్ లీక్

దొంగతనం ఎలా చేయాలి.. ఎవరికీ తెలియకుండా ఎలా పారిపోవాలి అని ముందుగా ప్లాన్ చేసుకుని.. అందుకు తగ్గట్టుగా స్క్రిప్ట్ గా రాసుకున్నాడు ఈ బాలుడు. దొంగతనం చేసిన తర్వాత ఎవరికీ డౌట్ రాకుండా ఉండేందుకు బాలిక ఇంట్లో గ్యాస్ లీక్ చేసి వెళ్లిపోవాలనుకున్నాడు

సరిగ్గా అనుకున్నది అనుకున్నట్లుగానే సహస్ర ఇంటికి వచ్చి దొంగతనం చేశాడు ఈ బాలుడు.. ఇంట్లోని 80 వేల రూపాయలు తీసుకుని పారిపోతుండగా.. ఇంట్లో ఉన్న బాలిక సహస్ర చూసింది.

ఇక్కడే ఆ బాలుడు తన ప్లాన్ బి అమలు చేశాడు.

బాలిక సహస్రపై దాడి చేశాడు. బలవంతంగా గొంతు పిసికి చంపాడు.

ఆ తర్వాత చనిపోయిందా లేదా అనే అనుమానంతో.. తన వెంట తెచ్చుకున్న కత్తితో సహస్ర గొంతు కోశాడు.. అప్పటికీ బతుకుతుంది ఏమో అనే భయంతో శరీరంపై ఇష్టమొచ్చినట్లు 20 కత్తిపోట్లు పొడిచాడు.

సహస్ర ఫ్యామిలీ నివాసం ఉంటుంది అపార్ట్ మెంట్ కు సీసీ కెమెరాలు లేకపోవటంతో ఈ బాలుడు ఇంటికి వచ్చింది.. వెళ్లింది ఎవరూ చూడలేదు..

పోలీస్ కస్టడీలో ఉన్న ఈ బాలుడి నుంచి కత్తి, బట్టలు అన్నీ స్వాధీనం చేసుకున్న పోలీసులు.. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్?కు పంపించారు.

# ఢిల్లీలో చాట్‌జీపీటీ సంస్థ ఓపెన్ ఏఐ ఆఫీస్.. ఉద్యోగుల రిక్రూట్మెంట్ స్టార్ట్..




**హైదరాబాద్ పెన్ పవర్:**చాట్‌జీపీటీ పేరెంట్ కంపెనీ OpenAI త్వరలో భారతదేశంలో తన మొదటి ఆఫీసును రాజధాని ఢిల్లీలో ప్రారంభించబోతోంది. ఈ నిర్ణయం కంపెనీ భారత్ లో ఏఐ అభివృద్ధి ప్రతిపాదనలో కీలక స్థానం పొందేందుకు తీసుకున్న పెద్ద అడుగు. ఇండియా తమకు రెండవ అతిపెద్ద మార్కెట్ అని ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్మన్ చెప్పారు. ఇక్కడ ChatGPT ఉపయోగిస్తున్నవారి సంఖ్య గత ఏడాది కంటే నాలుగింతలు పెరిగిందని వెల్లడించారు.

ఢిల్లీలో కొత్త ఆఫీసు భారత ప్రభుత్వం కోరుకున్న IndiaAI మిషన్కు మద్దతుగా నిలుస్తుందని శామ్ ఆల్ట్మన్ స్పష్టం చేశారు. "ఇండియా కోసం, ఇండియాతో కలిసి ఏఐని అభివృద్ధి చేయాలి" అనే లక్ష్యంతో తమ ఆఫీస్ ప్రారంభిస్తున్నామన్నారు. కంపెనీ ఇప్పటికే భారతదేశంలో ఒక లీగల్ ఎంటిటీని ఏర్పాటు చేసి.. అవసరమైన ఉద్యోగుల నియామకాలు మొదలుపెట్టిందని వెల్లడైంది. ఈ టీమ్ లోకల్ భాగస్వామ్యులు, ప్రభుత్వ, వ్యాపార సంస్థలు, విద్యావేత్తలతో సమన్వయం చేస్తూ ఏఐ అభివృద్ధి, వినియోగంలో సహకరిస్తుందని సీఈవో శామ్ ఆల్ట్మన్.

ఓపెన్ ఏఐ రాక స్థానికంగా కార్యకలాపాలు స్టార్ట్ చేయటం దేశ డిజిటల్ ఇన్నోవేషన్ లో మరిన్ని విజయాలకు దారితీస్తుందని ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఇదే క్రమంలో కంపెనీ భారతదేశ మార్కెట్ కోసం ప్రత్యేకంగా ChatGPT Go ' అనే సబ్‌స్క్రిప్షన్ స్కీమ్ ప్రారంభించింది. ఇది నెలకు రూ.399తో అందుబాటులో ఉండనుంది. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలో ఏఐ సాంకేతికతను మరింత ప్రజలకు చేరువుచేయడం లక్ష్యంగా కంపెనీ ముందుకు సాగుతోంది.

# సహస్రను చంపింది 10వ తరగతి అబ్బాయి: కూకట్‌పల్లి హత్య కేసు ఛేదించిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో సంచలన సృష్టించిన కూకట్?పల్లి బాలిక సహస్ర హత్య కేసును ఛేదించారు పోలీసులు. 10వ తరగతి చదివే అబ్బాయి సహస్రను హత్య చేసినట్లుగా తేల్చారు పోలీసులు. సహస్ర ఇంటి పక్క బిల్డింగ్?లోనే నిందితుడు ఉంటున్నట్లు గుర్తించారు పోలీసులు. దొంగతనానికి వెళ్లి అడ్డు వచ్చిన సహస్రను దారుణంగా చంపేశాడు నిందితుడు. పోలీసుల వివరాల ప్రకారం.. బాలుడు సహస్ర ఇంట్లో దొంగతనానికి వెళ్లాడు. ఇంట్లోకి చొరబడి 80 వేలు తీసుకుని పారిపోతుండగా సహస్ర బాలుడ్ని చూసి అడ్డుకుంది. సహస్ర ప్రతిఘటించడంతో బాలిక గొంతు నులిమి హత్య చేశాడు నిందితుడు. సహస్ర చనిపోయిందో లేదో అనే అనుమానంతో గొంతు కోసిన నిందితుడు.. ఎట్టి పరిస్థితుల్లో బతకకూడదని బాలిక శరీరంపై విచక్షణరహితంగా కత్తితో పొడిచాడు.

దొంగతనం ఎలా చేయాలో నిందితుడు ముందే ప్రిపేర్ అయ్యాడు. హౌ టు ఎంటర్ హౌమ్, హౌ టు బ్రేక్ గాడ్ హుండీ, హౌటూ ఎస్కేప్ అంటూ పేపర్?లో స్క్రిప్ట్ రాసుకున్నాడు బాలుడు. ప్లాన్?లో భాగంగా వచ్చేటప్పుడే నిందితుడు కత్తి వెంట తెచ్చుకున్నాడు. అంతా ప్లాన్ ప్రకారమే జరగగా.. డబ్బులు తీసుకుని పారిపోతున్న సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సహస్ర చూసి అడ్డుకోవడంతో.. తన దొంగతనం గురించి ఎక్కడ బయటపడుతుం దోనని సహస్రను కిరాతంగా హత్య చేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్ కూకట్?పల్లిలో పదకొండేండ్ల బాలిక సహస్ర దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. బాలిక తల్లిదండ్రులు ఇద్దరూ పనికి వెళ్లిన సమయంలో సహస్ర ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దారుణ హత్యకు గురయ్యింది. పట్టపగలు బాలిక ఇంట్లోనే జరిగిన ఈ హత్యోదంతం స్థానికంగా తీవ్ర సంచలనం కలిగించింది. బాలిక మెడ, ఛాతీ, పొట్ట భాగంలో కత్తితో విచక్షణరహితంగా పొడిచాడు దుండగుడు.

సహస్ర మర్డర్ సంచలనం సృష్టించడంతో పోలీసులు ఈ కేసును సీరియస్?గా తీసుకుని దర్యాప్తు చేపట్టారు. చివరకు సహస్త్రను హత్య చేసింది ఇంటి పక్కనే ఉన్న 10వ తరగతి అబ్బాయిగా పోలీసులు గుర్తించారు. బాలికను హత్య చేసింది 10వ తరగతి చదివే విద్యార్థి అని తెలియడంతో స్థానికులు నిర్ఘాంతపోయారు. 10వ తరగతిలోనే ఇంతా క్రిమినల్ బ్రెయిన్ ఏంటి అనుకోని షాక్ అవుతున్నారు.

# పార్లమెంట్ సెక్యూరిటీ లోపం.. గరుడ ద్వారం వరకూ చేరిన యువకుడు



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం భద్రతలో మరోసారి పెద్ద పొరపాటు బయటపడింది. శుక్రవారం తెల్లవారుజామున ఓ యువకుడు గోడ ఎక్కి లోపలికి ప్రవేశించాడు. నేరుగా కొత్త పార్లమెంట్ గరుడ ద్వారం వరకూ చేరుకున్న అతడిని అక్కడే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆ వ్యక్తిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

### లోపలికి ఎలా చొరబడ్డాడు?

శుక్రవారం ఉదయం సుమారు 5:50 గంటల సమయంలో ఆ వ్యక్తి రైల్ భవన్ వైపు నుంచి ఒక చెట్టు ఆధారంగా పార్లమెంట్ గోడ ఎక్కి లోపలికి దూకాడు. కొత్త భవనం గరుడ ద్వారం దాకా వచ్చేసరికి సెంట్రీలు అతడిని అదుపులోకి తీసుకున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 21న ముగియగా, మరుసటి రోజే ఈ భద్రతా లోపం చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

### యువకుడి గుర్తింపు

ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్న యువకుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 20 ఏళ్ల రామా. అతడి మానసిక స్థితి సరిగా లేకపోవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అతడిని కస్టడీలో ఉంచి మరిన్ని వివరాలు తెలుసుకుంటున్నారు.

### గతంలోనూ ఇలాంటి ఘటనలు..

అయితే ఇది మొదటిసారి కాదు. గత ఏడాది కూడా ఓ యువకుడు పార్లమెంట్ గోడ ఎక్కి అనెక్సీ భవన ప్రాంగణంలోకి చేరాడు. అప్పట్లో సీఐఎస్ఎఎ సిబ్బంది అతడిని పట్టుకున్నారు. అతని వద్ద అనుమానాస్పద వస్తువులు ఏవీ లభించలేదు.

### 2023లో పెద్ద కలకలం

2023లో, 2001 పార్లమెంట్ దాడి వార్షికోత్సవం రోజున మరో పెద్ద భద్రతా లోపం బయటపడింది. లోక్‌సభలో జీరో అవర్ సమయంలో, ఇద్దరు వ్యక్తులు గ్యాలరీ నుంచి లోపలికి దూకి పసుపురంగు పొగ వదులుతూ నినాదాలు చేశారు. వారిని అక్కడే అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో, మరో ఇద్దరు బయట గేట్ల వద్ద రంగు పొగలు వదిలి నినాదాలు చేశారు. మొత్తం ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

తాజాగా, ఆ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన లలిత్ ఝా బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు పోలీసులను సమాధానం చెప్పమని ఆదేశించింది.

# మహిళలను మభ్య పెట్టే గుండెపోటు సంకేతాలు.. పురుషులతో పోలిస్తే భిన్నం

- గుర్తించడంలో నిర్లక్ష్యం చేసే అవకాశం ఉందంటున్న నిపుణులు
- ఫలితంగా సమయానికి చికిత్స పొందడం లేదని వెల్లడి
- సాధారణ లక్షణాలతో పాటు చిన్న పనులకే తీవ్రమైన అలసట కూడా గుండెపోటు సూచనేనట

**హైదరాబాద్ పెన్ పవర్:**గుండెపోటు.. ఒకప్పుడు వృద్ధులకు మాత్రమే వచ్చే ప్రాణాంతక పరిస్థితి. కానీ, మారుతున్న జీవనశైలి కారణంగా ప్రస్తుతం చిన్నాపెద్దా తేడా లేకుండా అన్ని వయసుల వారూ ఈ ముప్పును ఎదుర్కొంటున్నారు. అరుదుగా స్కూలుకెళ్లే చిన్నారులకూ గుండెపోటు ముప్పు ఎదురవుతోంది. సరైన సమయంలో గుర్తించలేక చాలామంది మృత్యువాత పడుతున్నారు. గుండెపోటు లక్షణాల విషయానికి వస్తే స్త్రీ, పురుషుల్లో భిన్నత్వం కనిపిస్తోందని నిపుణులు తాజాగా గుర్తించారు. పురుషులతో పోలిస్తే మహిళలకు ఇతరత్రా సూచనలు కూడా అందుతాయని, అయితే, వాటిని గుర్తించడంలో మహిళలు పొరబాటుపడతారని తెలిపారు. మ్యాక్స్ హాస్పిటల్ వైస్ చైర్మన్, కార్డియాలజీ విభాగం అధిపతి డాక్టర్ నవీన్ భమ్రీ వెల్లడించిన వివరాల ప్రకారం.. మహిళల్లో గుండెపోటు లక్షణాలు భిన్నంగా ఉంటాయి. ఈ చిహ్నాలను ఇతర అనారోగ్యంగా పొరబడే అవకాశం ఉంది. గుండెపోటుకు గురైన వారిలో ఛాతీ నొప్పితో బాధపడడం స్త్రీ, పురుషుల్లో సాధారణం. అయితే, దీనికితోడు మహిళల్లో కనిపించే ఇతరత్రా లక్షణాలు.. చిన్న చిన్న పనులకే తీవ్రమైన అలసట, ఛాతీలో నొప్పి, అసౌకర్యం, వికారం, వాంతులు, శ్వాస అందకపోవడం, మెడ, భుజం, వెన్ను నొప్పి, పొత్తికడుపు పైభాగంలో నొప్పి, తల తిరగడం లేదా మైకం కమ్మినట్టు అనిపించడం వంటివి ఉంటాయి. సాధారణంగా ఈ లక్షణాలు కనిపించినప్పుడు మహిళలు విశ్రాంతి లేకపోవడం వల్ల ఇలా జరుగుతోందని భావిస్తారని డాక్టర్ భమ్రి చెప్పారు. దీనివల్ల సకాలంలో వైద్య చికిత్స అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పెరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## మరణించిన ఐదేళ్లకు అంత్యక్రియలు

**కుమార్తెను చూడలేక తల్లి ఆవేదన**



హైదరాబాద్ పెన్ పవర్ 'మద్యానికి బానిసైన భర్తతో వేగలేక అతడిని వదిలి ఆమె పుట్టింటికి వచ్చేసింది. తీరా అక్కడ తల్లికి భారం కాకూడదని విదేశాలకు వెళ్లి బతుకుదామనుకుంది. చివరకు పరాయి దేశంలో రోడ్డుప్రమాదంలో కన్నుమూసిన ఆమె మృతదేహమూ అనాథగా మిగిలింది. స్పందించేవారు లేక అక్కడ ఐదేళ్ల వరకూ అంత్యక్రియలకూ నోచుకోలేదు. ఓ దాత సహకారంతో అంత్యక్రియలు పూర్తిచేశారని తల్లికి సమాచారం అందింది. తన కుమార్తెను కడసారి కూడా చూసుకోలేకపోయానని ఏపీలోని ఏలూరు జిల్లా కొయ్యలగూడేనికి చెందిన లంకా సత్యవతి ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుమార్తె కోరాడ సత్యవతి (చనిపోయేనాటికి 37).. 2020లో రోడ్డుప్రమాదంలో బహ్రెయిన్‌లో మరణించారు. అప్పట్లో మృతదేహాన్ని తీసుకొచ్చే ఆర్థిక స్తోమత లేక అక్కడ వదిలేశారు. ఈ నెల 20న స్వచ్ఛంద సేవకుడి సహకారంతో మృతదేహానికి అంత్యక్రియలు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం (ఏపీఎన్ఆర్టీఎస్) నుంచి సమాచారం వచ్చింది. తొలుత ఖతార్‌లో ఒకరింట్లో పనిచేసేందుకు బంధువులు తీసుకెళ్లి, కొన్నాళ్ల తర్వాత వదిలేస్తే తానే డబ్బులు సమకూర్చుకుని తన కుమార్తెను తీసుకొచ్చానని సత్యవతి తెలిపారు. అనంతరం అల్లుడు తరచూ తన ఇంటికి వచ్చి హింసిస్తుంటే.. ఆమె వేగలేక హైదరాబాద్ వెళ్తున్నానని చెప్పి వెళ్లిపోయిందని తల్లి వివరించారు. 2020లో ఆమె బహ్రెయిన్‌లో చనిపోయినట్లు వచ్చిన సమాచారంతోనే ఆమె అక్కడకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తనవద్ద డబ్బుల్లేక.. ఆమె శవాన్ని తీసుకురాలేకపోయానని తెలిపారు. ఎవరూ రాకపోవడంతో బహ్రెయిన్ ప్రభుత్వం ఐదేళ్లుగా మృతదేహాన్ని ఫ్రీజర్‌లో ఉంచింది.

# బీఆర్ఎస్ కి కవిత ఎనీ టైం రిజైన్...లెటర్ రెడీ చేసిందా ?

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్టీ లో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకోబోతుందా అన్నది చర్చగా ఉంది. బీఆర్ఎస్ అనే గులాబీ తోట అంతా అల్లుకుంది కేసీఆర్ కుటుంబం చుట్టూనే. కేసీఆర్ తెలంగాణా ఉద్యమం అంటూ పాతికేళ్ల క్రితం పోరాటం స్టార్ట్ చేశారు. మొదట్లో మేనల్లుడు హరీష్ రావు చేదోడు వాదోడుగా ఉన్నారు. ఆ తర్వాత కుమారుడు కేటీఆర్ కుమార్తె కవిత వచ్చి చేరారు. దాంతో ఆనాటి టీఆర్ఎస్ సకుటుంబ సపరివార సమేతంగా మారింది. ఇక పద్నాలుగేళ్ళ పోరాటం తరువాత బీఆర్ఎస్ సోలోగా అధికారంలోకి వచ్చింది. రెండు టెర్ములు పవర్ ని కూడా అందుకుంది. ఈ క్రమంలో కుటుంబానికి సైతం తగిన ప్రాధాన్యత దక్కింది. అలా కవిత కూడా ఆనాటి టీఆర్ఎస్ ఈనాటి బీఆర్ఎస్ లో అతి ముఖ్య భూమిక పోషించారు అనే చెప్పాలి.



### మొదట్లో ఆమె అలా :

తెలంగాణా ఉద్యమ కాలంలో తెలంగాణా జాగృతి పేరుతో కవిత తన వంతు చేశారు. ఆ తర్వాత 2014లో అధికారంలోకి రాగానే ఆమె కూడా నిజమాబాద్ నుంచి ఎంపీ అయ్యారు. అలా అయిదేళ్ళ పాటు ఆమె పార్లమెంట్ లో ఉన్నారు. అయితే కవిత తనకు అందివచ్చిన అవకాశాన్ని ఎంతమేరకు వాడుకున్నారు అన్నదే కీలకమైన పాయింట్ గా ఉంది. ఆమె ఎంపీగా ఉన్నపుడే ఢిల్లీ లిక్కర్ స్కాం లో తమ వంతు పాత్ర ఉందని ఆమెని గత ఏడాది అరెస్టు చేశారు. అలా ఆమె తీహార్ జైలులో ఏకంగా ఆరు నెలల పాటు ఉన్నారు ఇది నిజంగా ఆమెకు అత్యంత కష్టతరమైన సమయంగా చెబుతారు.

### ఎక్కువ ఊహించుకున్నారా :

అయితే కవిత తన స్థాయిని తన సమర్థతను ఎక్కువగా ఊహించుకున్నారా అన్న చర్చ కూడా ఉంది. ఆమె పార్టీ అధినాయకత్వం మీద విమర్శలు చేయడం ద్వారా తప్పులే చేశారు అని అంటున్నారు. ఆమె తనకు పార్టీలో కీలక స్థానం దక్కాలని ఆరాటపడ్డారు కానీ దానికి తగిన విధంగా తనకు వచ్చిన అవకాశాలను మలచుకోలేకపోయారు అని అంటారు. అందుకే ఆమె ఒక్కసారి మాత్రమే ఎంపీ అయ్యారు. రెండోసారి ఓటమి పాలు అయ్యారు. మరి పార్టీ అందించిన ప్రోత్సాహం తో ఆమె మరోసారి ఎంపీ అయి ఉంటే ఆమెకు కూడా పట్టు పెరిగేది అని అంటారు.

### వారసత్వం హక్కుగా :

ఏ రంగంలో అయినా వారసత్వం అన్నది ఒకసారి మాత్రమే ఉపయోగపడే అవకాశంగా చూడాల్సి ఉంటుంది. ఆ మీదట ఎవరికి వారు తమ సొంత సత్తాకు పదుని పెట్టుకుంటేనే అందలాలు దక్కుతాయి. కానీ కవిత మాత్రం వారసత్వం విషయంలో హక్కుగా చూస్తున్నారు అన్న చర్చ వస్తోంది అన్న కేటీఆర్ మీద ఆమె ఆగ్రహంతో ఉంటూ బీఆర్ఎస్ వ్యతిరేక మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వడం క్లిష్ట కాలంలో పార్టీని ఇబ్బందులు పెట్టడం దాకా వెళ్లారని కూడా అంటున్నారు. దాంతోనే ఆమె పుట్టి పెరిగిన బీఆర్ఎస్ లో ఈ రోజు ఆమెకు తగిన మద్దతు దక్కడంలేదు అని అంటున్నారు. రాజకీయంగా తప్పటడుగులు వేస్తే ఖనుక అవి పాతాళానికే దారి చూపిస్తాయని చరిత్ర అనేఅ మార్లు నిరూపించింది అని కూడా గుర్తు చేస్తున్నారు.

### పునాదిగా ఉండాల్సిన చోట :

కవిత బీఆర్ఎస్ కి పునదిగా ఉండాల్సిన నేపథ్యం నుంచి ప్రయర్థులకు ఆయుధంగా మారుతున్నారన్న చర్చ అయితే ఆ పార్టీలో ఉంది. పార్టీ తండ్రిది. అన్న చేతికి వెళ్తోంది అన్న అక్కసుతో ఆమె చేస్తున్న తప్పులు అన్నీ కూడా బీఆర్ ఎస్ కి అతి పెద్ద తలనొప్పిగా మారాయని అంటున్నారు ఇక ఆమెను పార్టీ తానుగా సస్పెండ్ చేస్తే తనకు సానుభూతి వస్తుంది అన్న ఆలోచనతో ఆమె ఉన్నారని అంటున్నారు. కానీ బీఆర్ఎస్ పెద్దలు మాత్రం ఆమె విషయంలో పెద్దగా రెస్పాండ్ కాకుండా చేయాల్సింది అంతా ఆమెనే చేసుకోమని వదిలేసారు. దాంతో ఇపుడు ఆమె నిర్ణయం ఆమె తీసుకోవాల్సిన అనివార్యత ఏర్పడింది.

### మరోసారి బహిరంగ లేఖ :

ఇదిలా ఉంటే తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పార్టీని ఇబ్బందిలో నెడుతో బహిరంగ లేఖ సంధించడం కూడా చర్చనీయాంశం అయింది. ఈ లేఖలో ఆమె ఏకంగా బీఆర్ఎస్ అధినాయకత్వం మీద తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సింగరేణి కార్మిక సంఘం నుని తనను తొలగించడం మీద ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను పార్టీలో జరుగుతున్న విషయాలను బయటపెట్టడంతోనే తన మీద కక్ష కట్టారని ఆమె ఆరోపించారు. టీజీబీకేఎస్ గౌరవాధ్యక్షురాలి పదవి నుంచి తాను అమెరికా వెళ్లినప్పుడు తొలగించడమేంటని ఇదేమి ధర్మమని ఆమె ప్రశ్నించారు. గతంలో తాను అమెరికాలో ఉన్నపుడు తాను కేసీఆర్ కి రాసిన లేఖను బయటపెట్టారని ఇపుడు కూడా తాను అమెరికాలో ఉంటే తన పదవిని తీసి అవమానించారు అని ఆమె అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు.

### వెళ్ళిపోవడానికే రెడీనా :

ఇదిలా ఉంటే కవిత ఇక బీఆర్ఎస్ లో ఉండే పరిస్థితి లేదని అంటున్నారు. ఆమె వెళ్ళిపోవడానికి సిద్ధమై ఈ విధంగా అధినాయకత్వాన్ని ఇరుకున పెడుతున్నారని అంటున్నారు. ఇప్పటికే ఆమె వీలు దొరికితే చాలు బీఆర్ఎస్ మీద విమర్శలు చేస్తున్నారు. చాలా కాలంగా ఆమె తెలంగాణా భవన్ కి వెళ్లడమే మానుకున్నారు ఇపుడు ఆమె బహిరంగ లేఖ రాయడం ద్వారా తాను ఉండడం లేదని సంకేతాలు పంపుతున్నారా అని కూడా అంటున్నారు.

### అవమానం అంటూ ఆగ్రహం :

తనను కీలక పదవిలో నుంచి తొలగించడం మీద ఆమె మండిపోతున్నారు. ఒక విధంగా తనకు ఇది తీరని అవమామంగా భావిస్తున్నారు. దాంతో ఆమెకు పార్టీకి రాజీనామా చేయడం తప్ప వేరే మార్గం లేదని అంటున్నారు. మరో వైపు చూస్తే బీఆర్ ఎస్ ట్యాగ్ తో ఆమె చేస్తున్న ఆరోపణలు రాస్తున్న లేఖలు ఆమె వ్యవహార శైలిని అంతా చూస్తున్న బీఆర్ ఎస్ పెద్దలు సైతం ఆమె పార్టీని వీడితే బెటర్ అని భావిస్తున్నారా అన్నది కూడా చర్చకు వస్తోంది. మొత్తం మీద చూస్తే కవిత బీఆర్ఎస్ కి గుడ్ బై కొట్టే రోజు ఎంతో దూరంలో లేదని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# నీరసం, కండరాల నొప్పులా?... ఈ లోపమే కారణం కావచ్చు!

- **శరీరంలో మెగ్నీషియం తగ్గితే ఎన్ని సమస్యలో!**
- **తరచూ కండరాల తిమ్మిర్లు, నొప్పులతో ఇబ్బంది**
- **ఎంత నిద్రపోయినా వీడని అలసట, నీరసం**
- **గుండె అసాధారణంగా కొట్టుకోవడం, దడగా అనిపించడం**
- **చిరాకు, ఆందోళన వంటి మానసిక స్థితి మార్పులు**
- **రాత్రిళ్లు సరిగా నిద్ర పట్టకపోవడం, తరచూ మెలకువ**
- **చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, జలదరింపు వంటి లక్షణాలు**




**హైదరాబాద్ పెన్ పవర్:**మనలో చాలామందికి తరచూ నీరసం, కండరాల నొప్పులు, నిద్రలేమి వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. పని ఒత్తిడి లేదా వాతావరణ మార్పుల వల్లే ఇలా జరుగుతుందని భావించి తేలిగ్గా తీసుకుంటాం. కానీ, శరీరంలో ఓ ముఖ్యమైన ఖనిజం లోపించడం వల్లే ఈ లక్షణాలు కనిపిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదే మెగ్నీషియం. శరీరంలో శక్తి ఉత్పత్తి నుంచి ఎముకల ఆరోగ్యం వరకు ఎన్నో కీలక ప్రక్రియల్లో మెగ్నీషియం పాత్ర పోషిస్తుంది.

### సాధారణంగా కనిపించే ప్రధాన లక్షణాలు

శరీరంలో మెగ్నీషియం తగ్గితే కనిపించే అత్యంత సాధారణ లక్షణం తరచూ కండరాలు పట్టేయడం లేదా తిమ్మిర్లు రావడం. కండరాలు సక్రమంగా పనిచేయడానికి, సంకోచించిన తర్వాత తిరిగి సాధారణ స్థితికి రావడానికి మెగ్నీషియం చాలా అవసరం. అది లోపించినప్పుడు కండరాలు బిగుసుకుపోయి నొప్పులు, వణుకు వంటివి వస్తాయి. అలాగే, ఎంత విశ్రాంతి తీసుకున్నా తగ్గని అలసట, నీరసం కూడా మెగ్నీషియం లోపానికి సంకేతమే. మనం తీసుకునే ఆహారాన్ని శక్తిగా మార్చడంలో ఈ ఖనిజం కీలకం కాబట్టి, దాని కొరత ఏర్పడితే శక్తి ఉత్పత్తి తగ్గిపోతుంది.

### మానసిక ఆరోగ్యం, గుండెపైనా ప్రభావం

మెగ్నీషియం లోపం కేవలం శారీరకంగానే కాకుండా మానసికంగానూ ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. చిరాకు, ఆందోళన, ఒత్తిడి వంటి మానసిక స్థితిలో మార్పులకు ఇది కారణమవుతుంది. మెదడు, నరాల వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో మెగ్నీషియం సహాయపడుతుంది. అదేవిధంగా, రాత్రిళు సరిగ్గా నిద్ర పట్టకపోవడం లేదా మధ్యమధ్యలో మెలకువ రావడం కూడా దీని లోపం వల్లే కావచ్చు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, గుండె లయ తప్పడం లేదా అసాధారణంగా వేగంగా కొట్టుకోవడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. చేతులు, కాళ్లు, ముఖంలో తిమ్మిర్లు లేదా జలదరింపు కూడా మెగ్నీషియం లోపానికి మరో సంకేతం.

### పరిష్కారం ఏమిటి?

ఈ లోపాన్ని సరిచేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. రోజూ తినే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకుంటే చాలు. బాదం, పాలకూర, గుమ్మడి గింజలు, అరటిపండ్లు, తృణధాన్యాలు వంటివి ఎక్కువగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన మెగ్నీషియం అందుతుంది. అయితే, పైన పేర్కొన్న లక్షణాలు తీవ్రంగా లేదా తరచూ కనిపిస్తుంటే మాత్రం సొంత వైద్యం చేసుకోకుండా, నిపుణులను సంప్రదించి రక్త పరీక్ష ద్వారా మెగ్నీషియం స్థాయిలను నిర్ధారించుకోవడం ఉత్తమం అని నిపుణులు చెబుతున్నారు.